15. 'కినుక' దీనికి పర్యాయపదం ( 1 )
1) కోపం 2) వనిత 3) కదలి 4) సీమ
5) పూర్వం

16. 'నయనము' దీనికి పర్యాయపదం ( 1 )
1) చక్షువు 2) చామరం 3) చంచువు 4) చంచరి

17. 'మయూఖము' దీనికి పర్యాయపదం ( 3 )
1) నది 2) మెరుపు
3) కిరణం 4) ఇంద్రధనుదు

18. 'నివేశం' దీనికి పర్యాయపదం ( 4 )
1) ధనువు 2) ఖడ్గము 3) దంతి 4) ఇల్లు

19. 'సౌరభం' అనే దానికి పర్యాయపపదం ( 2 )
1) విరహం 2) సువాసన 3) సనాతనం 4) రాక్షసం

20. 'భ్రమరం' దీనికి పర్యాపపదం ( 1 )
1) తుమ్మెద 2) దోమ 3) చీమ 4) పంది

21. 'ప్రజాపతి' దీనికి పర్యాయపదం ఏది ? ( 4 )
1) శివుడు 2) విష్ణువు 3) అగ్ని 4) బ్రహ్మ

22. 'మగువ' దీనికి పర్యాయపదం ( 1 )
1) స్త్రీ 2) సంగ్రామం
3) సంయుగం 4) మంత్రం

23. ఈ క్రింది వానిలో 'అత్యంతము' అనే పదం దేనికి పర్యాయ పదం ( 1 )
1) అధికం 2) అల్పం 3) తక్కువ 4) ఎక్కువ

24. అగ్ని అనే పదం దేనికి పర్యాయపదం? ( 4 )
1) వహ్ని 2) అనలుడు 3) పాదకుడు 4) పైవన్నీ

25. 'అశ్వం' అనే పదం దేనికి పర్యాయపదం కలదు ( 3 )
1) పులి 2) సింహం 3) గుఱ్ఱం 4) ఏనుగు

26. చంద్రుడు అనే పదం దేనికి పర్యాయ పదం ( 2 )
1) అంబరం 2) జాబిల్లి
3) మందాకిని 4) రంభ

27. మూషికం అనే పదం దేనికి పర్యాయ పదం? ( 2 )
1) పక్షి 2) ఎలుక 3) ఎద్దు 4) నెమలి

28. పర్వతం అనే పదం దేనికి పర్యాయపదం ( 1 )
1) శైలం 2) కొండ 3) హిమాద్రి 4) ఆకాశం

29. ఈ క్రింది వానిలో ముని అనే పదానికి పర్యాయపదం ఏది ( 4 )
1) మానవుడు 2) జగత్తు 3) లోకం 4) ఋషి

30. గాలి అనే పదం దేనికి పర్యాయపదం ( 3 )
1) తీరం 2) అనేకం 3) వాయువు 4) పైవన్నీ

31. ఈ క్రింది వానిలో పుష్పం అనే దానికి పర్యాయపదం( 4 )
1) సుమము 2) తామరపువ్వు
3) కమలం 4) పైవన్నీ

32. అర్థాంగి అనే పదానికి పర్యాయపదం? ( 4 )
1) విధాత 2) నాథుడు 3) భర్త 4) భార్య

33. దీపము అనే పదానికి పర్యాయ పదం ఏది? ( 3 )
1) అర్చి 2) అంశువు 3) కాగడా 4) ఏవీకావు

34. ఈ క్రింది వానిలో వృర్థం అనే పదానికి పర్యాయపదం ( 1 )
1) వృథా 2) గుంపు 3) మహీరుహం 4) ఏవీకావు

35. ఈ క్రింది వానిలో నెమలి అనే పదానికి పర్యాయ పదం ఏది ( 4 )
1) తుహీనం 2) కొంగ 3) ఉదకం 4) కలాపి

36. ఈ క్రింది వానిలో కినుక అనే పదానికి పర్యాయపదం ( 4 )
1) కోపం 2) అలుక 3) క్రోధం 4) పైవన్నీ

37. ఈ క్రింది వానిలో అపదేశం అనే పదానికి పర్యాయ పదం ఏది? ( 4 )
1) సఖ్యం 2) కపటం 3) నీహర 4) తక్కిడి

38. ఈ క్రింది వానిలో భయం అనే పదానికి పర్యాయ పదం తెల్పండి? ( 4 )
1) భీతి 2) వెఱవు 3) త్రాసము 4) పైవన్నీ

39. ఈ క్రింది వానిలో వాన అనే పదం దేనికి పర్యాయ పదం?
1) నింగి 2) వర్షం ( 2 )
3) గాలి 4) ఏవీకావు

40. ఈ క్రింది వానిలో రాత్రి అనే పదం దేనికి పర్యాయపదంగా ఉండెను. ( 4 )
1) రేయి 2) భూమి 3) ఆకాశం 4) నిశ

41. లోకం అనే పదానికి పర్యాయ పదం ఏది? ( 3 )
1) భూలోకం 2) ఆకాశం 3) ప్రపంచం 4) పైవన్నీ

42. ధనికులు అనే పదం దేనికి పర్యాయ పదం ( 1 )
1) సంపన్నులు 2) వంశం
3) కుమారుడు 4) లోకం

43. ఈ క్రింది వానిలో గంధవాహుడు అనే పదం దేనికి పర్యాయపదం ( 4 )
1) వాయువు 2) పవనం 3) గాలి 4) పైవన్నీ

44. ఈ క్రింద వానిలో రమ అనే పదం దేనికి పర్యాయ పదం ( 2 )
1) ఉదయం 2) లక్ష్మి 3) పేరు 4) నామం

45. 'రుద్రుడు' అనే పదానికి పర్యాయ పదం ఏది? ( 1 )
1) శంభుడు 2) రాక్షసుడు 3) యముడు 4) అగ్ని


www.osmanian.com

## నానార్థాలు

| | | |
|---|---|---|
| క్రియ | = | పని, వలె, చికిత్స, పూజ |
| లావు | = | బలము, సామర్థ్యము, శక్యము |
| అగ్రము | = | మొదటిది, చివర, ముఖ్యము |
| అనలము | = | అగ్ని, కృత్తిక, నల్లజీడి |
| గహనము | = | అడవి, గుహ, కష్టము |
| శిఖ | = | సిగ, కొన, కిరణము, కొమ్మ |
| మోహము | = | అజ్ఞానము, మూర్ఛ, వలపు |
| బిలము | = | రంధ్రము, గుహ, గుల్మము |
| ముని | = | ఋషి, బుద్ధుడు |
| లోకము | = | జగత్తు, చూపు, గుంపు |
| పిండము | = | ముద్ద, అన్నపుముద్ద, శరీరము |
| జీవనము | = | ప్రాణము, గాలి, నెయ్యి, నీరు |
| పుణ్యము | = | పవిత్రము, ధర్మము, సుకృతము |
| గగనము | = | ఆకాశము, శూన్యము, దుర్లభము |
| గుల్మము | = | పొద, సేనావిశేషము, గుంపు |
| దహనము | = | కాల్చుట, నిప్పు, జీడి |
| విధి | = | బ్రహ్మ, విధము, పని |
| ప్రళయము | = | కల్పాంతము, మృత్యువు, అపాయము |
| ప్రాణము | = | ప్రాణవాయువు, గాలి, బలము |
| ముఖము | = | మొగము, మాట, నోరు |
| పృథివి | = | భూమి, ఆకాశము |
| వల | = | చేపలు పట్టే సాధనం, వలపు |
| దాహం | = | కాలుట, దప్పిక |
| ధాత | = | బ్రహ్మ, ఒక సంవత్సరం పేరు, ధరించువాడు, రక్షించువాడు. |
| కులాయము | = | పక్షిగూడు, ఇల్లు, స్థానం |
| మృగము | = | జింక, కస్తూరి, పశువు |
| పంక్తి | = | వరుస, కీర్తి, సేన |
| నభము | = | ఆకాశము, మేఘము, శ్రావణమాసము |
| పయోధరము | = | మేఘము, కొబ్బరికాయ, స్తనము |
| ప్రాణము | = | వాయువు, ప్రాణవాయువు, బలము |
| కులిశము | = | వజ్రాయుధం, పిడుగు, ఒకానొక చేప |
| కుహరము | = | గుహ, తొఱ్ఱ, బెజ్జం, కంఠధ్వని |
| ఇంద్రుడు | = | దేవేంద్రుడు, శ్రేష్ఠుడు, ఈశ్వరుడు |
| జీమూతము | = | మబ్బు, కొండ |
| కల్పము | = | ప్రళయం, బ్రహ్మదినము, శాస్త్రం |
| పశువు | = | నాలుగుకాళ్ళ జంతువు, గొఱ్ఱె, బలికిచ్చు మృగము |
| కరం | = | చేయి, తొండం, మిక్కిలి |
| చరణం | = | పాదం, వేదభాగం, కిరణం, పద్యపాదం |
| అంబరము | = | ఆకాశం, శూన్యం, వస్త్రం |
| కలాపము | = | నెమలిపురి, గుంపు, నగ |
| జాలము | = | వల, సమూహం, కిటికి |
| కందళము | = | కొత్తమొలక, నింద, తలపుట్టె |
| అపదేశము | = | మోసం, ఉపదేశం, వంక |
| నిమిషము | = | 60 సెకండ్ల కాలం, ఱెప్పపాటు |
| దైవము | = | దేవత, భాగ్యం, వివాహములలో ఒక పద్ధతి |
| తరంగము | = | కెరటం, వస్త్రం, గుఱ్ఱము మొదలగు వాని దాటు |
| సంధ్య | = | సంజ, మేర, ప్రతిజ్ఞ, సంధ్యావందనం |
| పురము | = | పట్టణం, ఇల్లు, శరీరం |
| నగము | = | కొండ, చెట్టు |
| రేపు | = | ప్రాతఃకాలం, మరుసటి దినం |
| వాణి | = | నీరు, సరస్వతి, కుండ |
| సాలము | = | చెట్టు, ప్రాకారం, కోట |
| ఝరి | = | సెలయేఱు, తేళ్ళపుట్ట |
| లోకము | = | గుంపు, స్వర్గం మొదలైన లోకాలు, జగత్తు, జనం |
| శిరము | = | తల, కొన, కొండచిలువ |
| గుణము | = | సుగుణం, దారం, వింటినారి |
| కాయము | = | శరీరం, గృహం, సమూహం, గుంపు |
| బలము | = | సత్తువ, సేన, రూపం |
| జీవము | = | ప్రాణం, బ్రతుకు, జంతువు |
| కులము | = | శరీరం, ఇల్లు, వంశం |
| చక్రము | = | చక్రవాకం, చక్రాయుధం, బండి చక్రం |
| హేతువు | = | కారణం, ప్రమాణం, మూలం, గుర్తు |
| ధర్మము | = | పుణ్యం, నీతి, న్యాయం, అహింస |
| కీడు | = | చెడుపని, తప్పు, అపకారం |
| కోటి | = | నూఱు లక్షలు, అంచు, సముదాయం |
| ఫలము | = | పండు, ప్రయోజనం, పరిణామం |
| అగ్రము | = | చివర, మొదటిది, సమీపం |
| అభ్రము | = | ఆకాశం, మబ్బు, అభ్రకము |
| కర్మ | = | పని, దురదృష్టం |
| ప్రియము | = | గిరాకి, స్నేహం, ఇష్టం |
| తంత్రము | = | తంతు, హేతువు, ప్రధానం |
| కూలము | = | ఒడ్డు, గుంట, దిబ్బ |
| శంభువు | = | శివుడు, విష్ణువు, బ్రహ్మ |
| వ్యవసాయం | = | కృషి, ప్రయత్నం, పరిశ్రమ |
| భవం | = | పుట్టుక, బ్రతుకు, ప్రపంచం |
| త్యాగము | = | దానం, విడుచుట |
| జీవనము | = | ప్రాణం, గాలి, బ్రతుకుట |
| ప్రాణము | = | గాలి, ఊపిరి, బలం |
| గ్రహము | = | గ్రహణం, దయ, సూర్యుడు మొదలగు గ్రహములు |
| పర్వము | = | పండుగ, మహాభారత భాగం, గనుపు |
| యోగము | = | ఉపాయం, ధ్యానం, కలయిక |



www.osmanian.com

రేఖ = గీత, వరుస, త్రోవ
మానము = గౌరవం, రోషం, తులామానం
ఉత్సాహము = ప్రయత్నం, కోరిక, శుభం
ప్రజ = సంతానం, జనం
చరిత్ర = స్వభావం, జీవిత గ్రంథం, చింతచెట్టు
యోగము = కలయిక, ఉపాయం, ధ్యానం
శ్రీ = లక్ష్మి, సంపద, సాలిపురుగు
సత్యము = నిజము, కృతయుగము, ఒకలోకము
జాతి = వర్ణము, పుట్టుక, దినుసు
విశ్వము = లోకము, సమస్తము, ప్రపంచము
కన్యక = పెండ్లికాని పడుచు, కూతురు
దేవి = పట్టపురాణి, దేవతాస్త్రీ, పార్వతి
అన్వయము = వంశం, సంబంధం
విక్రమము = అధికబలం, శౌర్యం, చరణం
ఎర = ఆహారం, బలి, ఆకలి
కడిమి = పట్టుదల, బలం, గొప్పతనం
పాదము = అడుగు, కిరణం, పాతిక, పద్యపాదం
సొమ్ము = నగ, ధనం, గోసంపద
జీవితము = బ్రతుకు, ఆయువు
కవి = కావ్యకర్త, శుక్రుడు, వాల్మీకి, నీటికాకి, బ్రహ్మ
రంగము = రంగు, యుద్ధభూమి, నాటకం ప్రదర్శించే చోటు
రూపు = అకారం, చక్కదనము
తమ్ములు = సోదరులు, పద్మములు
మగతనము = పౌరుషము, శూరత్వము
లోకము = జగత్తు, చూపు, గుంపు
తీరము = దతి, తగరం
నీరు = అల్పం, జలం, కన్నీరు
భాగ్యము = అదృష్టం, శుభం, ధనం
పాట = పోలిక, ప్రదేశం, గానం, గేయం
ఆకు = పత్రం, తమలపాకు, విస్తరాకు, తాటియాకు
అర్థము = శబ్దార్థము, కారణము, ధనము
ఇరులు = చీకటి, నలుపు
సతి = స్త్రీ, భార్య, పతివ్రత
తారకం = నక్షత్రం, కంటిపాప, కన్ను, ముత్యం
వీధి = వరుస, త్రోవ, ఇండ్ల వరుస, నాటక విశేషం
ముఖము = నోరు, ఆరంభము
బొట్టు = తిలకం, నీటిచుక్క, బిందువు
అంబకము = బాణము, కన్ను
ధనువు = విల్లు, వింటినారి, ఒకరాశి
చుక్క = నక్షత్రం, శుక్రుడు, నీటి బిందువు, బొట్టు
లోకము = స్వర్గాదిలోకం, సమూహం, రాష్ట్రం, జనం
ధరణి = భూమి, రక్తనాళం, బూరుగుచెట్టు

తమము = చీకటి, పాపం, అజ్ఞానం
హరి = విష్ణువు, గుఱ్ఱము, కోతి
ధార = జడివాన, కత్తిపదును, రథం
కంటకము = ముల్లు, కాకి, సూదిమొన
తామసి = రాత్రి, పార్వతి, చీకటి
బింబము = ప్రతిబింబము, దొండపండు
మృగము = జింక, పశువు, వేట
జీవితము = ఆయువు, బ్రతుకు
సమయం = కాలం, శపథం, ఆజ్ఞ
కుప్ప = ప్రోగు, పుడిసిలి
సంబంధము = కలయిక, చుట్టఱికం
రక్తం = నెత్తురు, ఎరుపు, కుంకుమ
పాలు = భాగం, వంతు, క్షీరం
ఋతువు = రెండు నెలలకాలం, సూర్యుడు, ప్రకాశం.
ధర = వెల, భూమి, మెదడు
వెన్ను = వీపు, వరికంకి, ఇంటి నడికొప్పు
తాత = తల్లి తండ్రి, తండ్రి తండ్రి, బ్రహ్మ
ఇష్టము = యజ్ఞము, ప్రియమైనది
ఆశ = కోరిక, దిక్కు
పాదము = అడుగు, భాగము, కాలు, పద్యపాదము
దినం = పగలు, రోజు
చిత్రం = ఆశ్చర్యం, చిత్తరువు, పద చమత్కారం
వృత్తాంతం = సమాచారం, కథ, సంభాషణం
ప్రపంచం = లోకం, సంసారం, రచన
నెల = చంద్రుడు, మాసం, పున్నమి
దుఃఖము = బాధ, విచారం, ఏడుపు
కన్ను = నేత్రం, బండిచక్రం, చూపు
ఉఱుము = గర్జనము, వీరహుంకారము, ఉడుము
ప్రాణము = ప్రాణవాయువు, గాలి, బలము
ధూమము = పొగ, తోకచుక్క, ఆవిరి
శస్త్రము = ఆయుధం, ఇనుము, పనిముట్టు
క్రిమి = పురుగు, సాలెపురుగు, లక్క
ఛాయ = నీడ, ప్రతిబింబం, కాంతి, సూర్యుని భార్య
ముహూర్తము = రెండు గడియల కాలం, అల్పకాలం, శుభకార్యము
ఆదర్శము = అద్దము, నకలు, మాదిరి
అబ్దము = సంవత్సరం, అద్దం, మేఘం
చిత్రం = బొమ్మ, మనోహరం, ఆశ్చర్యం
ప్రజ = సంతతి, జనం
శక్తి = బలము, పార్వతి, సామర్థ్యం
కాలం = సమయం, నలుపు, చావు
కరము = చేయి, తొండము, కిరణము
గంధము = వాసన, గర్వము, గంధకము


www.osmanian.com

| | | |
|---|---|---|
| కుంభం | = | ఏనుగు కుంభస్థలం, కడవ, ఒకరాశి |
| పత్రిక | = | కాగితం, లేఖ, వార్తాపత్రిక |
| క్షణము | = | నిమిషం, సేవ, ఉత్సవం |
| చిత్రము | = | బొమ్మ, మనోహరం, ఆశ్చర్యం |
| దివ్యము | = | శ్రేష్ఠం, ఆకాశం, ఆశ్చర్యకరం |
| అభ్యుదయం | = | శుభోదయం, మేలు, వృద్ధి |
| ఉత్సవము | = | పండుగ, ఊరేగింపు, గర్వము |
| కాలము | = | సమయము, నలుపు, చావు |
| వారము | = | ఏడురోజుల కాలం, మంద, సమూహం |
| కళ | = | అందం, చంద్రుడిలో 16వ భాగం, శిల్పం, రాగం, విద్య |
| అర్థము | = | శబ్దార్థం, ధనం, ప్రయోజనం, అవసరం, ఒక పురుషార్థం |
| పని | = | చేయుట, వ్యాపారం, సెలవు, వృత్తి |
| భాష | = | మాట, ప్రతిజ్ఞ, ప్రమాణం |
| వర్షం | = | వాన, సంవత్సరం, మబ్బు, జంబూద్వీపం |
| ఫలం | = | పండు, ఫలితం, ప్రయోజనం, లాభం |
| అధికారం | = | హక్కు, యోగ్యత, స్వతంత్రం, దొరతనం |
| తీపు | = | మాధుర్యం, అపేక్ష, యాతన |
| మఱుగు | = | చాటు, రహస్యం, దాగుకొను |
| ఉచితం | = | తగినది, మితం, ఊరక |
| మిత్రుడు | = | సూర్యుడు, స్నేహితుడు |
| వాగ్మి | = | చిలుక, సరసంగా పలుకువాడు, బృహస్పతి |
| పక్షము | = | ప్రక్క, రెక్క, 15 రోజుల కాలం |
| రసము | = | శృంగారాది రసములు, పసరు, చారు, నాలుక, చెఱకురసము |
| రంగము | = | నాట్యస్థానము, యుద్ధభూమి, శ్రీరంగము |
| ధనుస్సు | = | విల్లు, ధనూరాశి |
| కృష్ణుడు | = | విష్ణువు, వ్యాసుడు, అర్జునుడు |
| ఘనరసము | = | నీళ్ళు, కర్పూరము |
| దళము | = | ఆకు, సేన, భాగము, గుంపు |
| పత్రము | = | ఆకు, కాగితము, ఉత్తరము, బాణము, రెక్క |
| భంగము | = | అవమానము, అల, ఆటంకము |
| లోకము | = | జగత్తు, జనం, చూపు |
| ఉత్తరము | = | జాబు, ఒక దిక్కు, సమాధానం, శ్రేష్ఠం |
| సత్యము | = | నిజం, కృతయుగం, ఒక లోకం |
| వంశము | = | పిల్లనగ్రోవి, వెదురు, కులం |
| మర్యాద | = | పొలిమేర, కట్టుబాటు, సన్మానం |
| పెద్ద | = | వృద్ధుడు, గొప్పవాడు, జ్యేష్ఠుడు |
| పేరు | = | నామం, ప్రసిద్ధి, భూషణం |
| నీరు | = | జలము, కన్నీరు, అల్పము |
| పాలు | = | భాగం, వంతు, క్షీరం |

| | | |
|---|---|---|
| శస్త్రము | = | ఆయుధము, ఇనుము |
| వారం | = | ఏడురోజుల కాలం, మంద, సమయం |
| గంధము | = | వాసన, గర్వము, గంధకము |
| తత్త్వం | = | స్వభావం, పరమాత్మ, సత్యం |
| సువర్ణం | = | బంగారం, ధనం, ఒక పువ్వు |
| అర్థము | = | ధనం, శబ్దార్థం, న్యాయం, కారణం |
| కవి | = | కవిత్వం రాసేవాడు, పండితుడు, సూర్యుడు, ఋషి, శుక్రుడు, వాల్మీకి |
| అక్షరము | = | వర్ణము, నాశనములేనిది, పరబ్రహ్మం |
| ధర్మము | = | పుణ్యము, స్వభావం, న్యాయం, ఆచారం |
| సుధ | = | అమృతం, సున్నం, పాలు |
| రాజు | = | ప్రభువు, ఇంద్రుడు, చంద్రుడు |
| రుచి | = | కాంతి, రంగు, సూర్యకిరణం |
| కరము | = | హస్తము, తొండము, కిరణము |
| ధాత్రి | = | నేల, తల్లి, దాది |
| పేరు | = | నామము, ప్రసిద్ధి, కీర్తి, దండ |
| అగ్రము | = | చివర, సమీపం, మొదటిది, ఎదురు |
| మౌళి | = | నేల, కొప్పు, కిరీటం, శిరము |
| ధర | = | భూమి, వెల, మెదడు |
| అరుణము | = | ఎరుపుకాంతి, రాగి, సంధ్యారాగం |
| రాగము | = | అనురాగం, సంతోషం, కోపం |
| అంభోజము | = | కమలము, బెగ్గురుపక్షి |
| ప్రతీతి | = | కీర్తి, ఆదరం, నమ్మకం, జ్ఞానం |
| మహి | = | భూమి, శక్తి, మహిమ |
| అబ్ధి | = | సముద్రం, సరస్సు, నాలుగు అనే సంఖ్యకు గుర్తు |
| తోరము | = | అధికం, సౌందర్యం, వ్రతసూత్రం |
| సభ | = | పరిషత్తు, సమాజం, కొలువుకూటం |
| క్రియ | = | చేష్ట, పని, భాషావిభాగం, శిక్ష |
| శక్తి | = | బలం, సామర్థ్యం, పార్వతి |
| గురువు | = | ఉపాధ్యాయుడు, తండ్రి, బృహస్పతి |
| ఆత్మ | = | మనస్సు, బుద్ధి, పరమాత్మ, జీవుడు |
| విధి | = | ధాత, పని, ఆజ్ఞ |
| సమయము | = | కాలం, శపథం, ముగింపు |
| స్మృతి | = | తలపు, బుద్ధి, ధర్మశాస్త్రం |
| వారణము | = | ఆటంకము, ఏనుగు, కవచం |
| కాలం | = | సమయం, నలుపు, చావు |
| వ్యసనం | = | ఆపద, ఆసక్తి, శ్రద్ధ |
| అక్కజము | = | ఆశ్చర్యము, అధికము, అశక్యము |
| అమృతము | = | జీవించియున్నది, సుధ, నీరు, పాలు, ఒక యజ్ఞము, నెయ్యి |
| దిక్కు | = | ఒక దిశ, రక్షకుడు, మార్గము, పక్షము, పది అగు సంఖ్య |



www.osmanian.com

గుణము = వస్తు ధర్మము, ప్రయోజనం, అల్లెత్రాడు, గొప్పతనం, ఆపదలకు సంజ్ఞ
తనువు = దేహము, తోలు, సన్నము
సదనము = గృహము, జలము
పృథ్వి = ఇంగువచెట్టు, భూమి, సముద్రతీరము, నల్లజీలకర్ర
నరుడు = మానవుడు, అర్జునుడు, ఋషి, బ్రహ్మదేవుడు
సత్త్వము = దేహబలము, జంతువు, ఒక గుణము
దర్పము = గర్వము, కస్తూరి, విధము
బలము = సేన, సత్తువ
మానము = గర్వము, మర్యాద, అభిమానము
జనకుడు = తండ్రి, జనక మహారాజు
ఆర్తి = పీడ, రోగము, వింటికొప్పు, దుఃఖము
పోటు = యుద్ధము, సముద్రపు పొంగు, కత్తిదెబ్బ, బాధ
ఎడాటము = భేదము, విషయము
పాటి = సామ్యము, న్యాయము, ప్రమాణము, సాధారణము
పాయు = తొలగు, ఉడికిన పదార్థం కొంతకాలం దాటాక మెత్తబడు, వదులుకొను
అవిముక్తము = విడువబడినది, కాశీ, గడ్డమునకు శిరస్సుకు మధ్య ప్రదేశము
కక్ష్య = ఇంటి లోపలిభాగము, ఉత్తరీయము, వ్రేలు
జృంభణము = ఆవులింత, అతిశయము, వికాసము
ఉత్సంగము = ఒడి, తొడ, శిఖరము
వనము = అడవి, నీరు, తోట
అగ్గలించు = వ్యాపించు, ఎక్కువగు
జనకుడు = తండ్రి, జనక మహారాజు
పదములు = శబ్దములు, పాదములు, అడుగులు, భాగములు
ఇంద్రుడు = దేవేంద్రుడు, పరమేశ్వరుడు, పన్నెండు మంది సూర్యులలో ఒకడు, సమాసములలో ఉత్తర పదమైనప్పుడు శ్రేష్ఠుడు
హస్తము = చేయి, ఏనుగు తొండము
జలము = నీళ్ళు, ఎఱ్ఱతామర, ఎఱ్ఱకలువ
వీధి = దారి, వాడ, పంక్తి, నాటక భేదము
హరి = విష్ణువు, ఇంద్రుడు, సూర్యుడు, సింహము, కప్ప
కరము = చేయి, కప్పము, తొండము, మిక్కిలి, కిరణము
నగము = పర్వతము, వృక్షము, కస్తూరి, పాము, ఏడు అనుసంఖ్య
ఉద్యోగము = పని, ప్రయత్నము, పాటుపడుట
మధువు = తేనె, పాలు, కల్లు, నీరు
పక్షము = 15 రోజుల కాలము, అనురాగము, ఒకవైపు
కడిమి = బలం, కడిమి చెట్టు
పట్టి = బిడ్డ, పట్టుకొని
ఇనజుడు = రాముడు, సుగ్రీవుడు, కర్ణుడు

రసము = గుణము, నవరసాలలో ఒకటి
ప్లవంగము = కోతి, కప్ప
అమృతము = సుధ, నెయ్యి, నీరు, పాలు
రాజు = ప్రభువు, చంద్రుడు, ఇంద్రుడు
ధర = భూమి, స్త్రీల గర్భాశయము, ఒక ఛందోవృత్తము, మెదడు, వెల, భూమి, రక్తనాళము.
అనంతుడు = ఆదిశేషువు, విష్ణువు
మేలు = లాభము, ఉపకారము
ధాత్రి = దాది, భూమి, తల్లి
కోటి = అంచు, ఒక సంఖ్య, వింటికొప్పు, సమూహము
గురువు = ఉపాధ్యాయుడు, బృహస్పతి, ఛందస్సులో ఒక గుర్తు
గుణము = స్వభావము, అల్లే త్రాడు, దయ
జలము = నీరు, ఎఱ్ఱకాలువ, ఎఱ్ఱతామర
కీర్తి = యశస్సు, అనుగ్రహం, ఐశ్వర్యం
రాజు = చంద్రుడు, ప్రభువు, ఇంద్రుడు
తాత = తల్లి తండ్రి, తండ్రి తండ్రి, తండ్రి, బ్రహ్మ
చరణం = పాదము, కులము, తిరుగుట, భుజించుట
ధర్మం = పుణ్యము, స్వభావము, న్యాయము, అహింస
విధి = బ్రహ్మ, కాలము, భాగ్యము, ఆధారము
అక్షరం = గగనము, ఓంకారము, యజ్ఞము
గురువు = తండ్రి, బృహస్పతి, ఉపాధ్యాయుడు
పదము = మాట, పాదము
భాష = భాష, మాట, వ్రతము, ప్రతిన
యుగం = జంట, వయస్సు, రెండు, బండికాడి
గుణం = వింటినారి, దారము, ఐశ్వర్యాదిగుణము, దయ
ఆశ = దిక్కు, కోరిక
సత్యము = నిజము, ఒట్టు, ఒక లోహము, కృతయుగము
ఉత్తరము = జాబు, దిక్కు, అగ్ని, సమాధానము
అర్థం = కారణం, న్యాయం, యాచన, శబ్దార్థం
వర్షం = వాన, సంవత్సరం, మబ్బు, జంబూద్వీపం
ఏడు = ఒక సంఖ్య, సంవత్సరం
తాత = తండ్రి, బ్రహ్మ, తండ్రి తండ్రి, తల్లితండ్రి
న్యాయం = నీతి, పద్ధతి, సూత్రం, శాస్త్రం
వంశము = కులము, గుంపు, వెన్నెముక
విగ్రహము = బొమ్మ, శరీరము, యుద్ధము
తంత్రము = తంతు, ఔషధము, మగ్గము, కారణము
కాలము = నలుపు, చావు, సమయము
కోటి = అంచు, వింటికొన, ఒక సంఖ్య
సంధి = ప్రతిజ్ఞ, చింత, మేర
శక్తి = పార్వతి, బల్లెము, సహాయము, వసిష్ఠముని కుమారుడు


www.osmanian.com

| | | |
|---|---|---|
| విషయము | = | నిమిత్తము, దేశము, వస్తువు |
| మానము | = | నెల, కస్తూరి, మృగశిర, వెదకుట |
| విధి | = | బ్రహ్మ, ఆజ్ఞ, పని, నిబంధనము |
| అర్థము | = | శబ్దము యొక్క అర్థము, కారణము, ధనము, ప్రయోజనము |
| కరము | = | మిక్కిలి, తొండము, పన్ను, చేయి |
| వనము | = | తోట, అడవి, నీరు |
| నాడు | = | దేశము, రోజు |
| ప్రసాదము | = | దయ, భోజనము |
| ఉనికి | = | ఉండుట, చోటు, జీవనము |
| కారణము | = | హేతువు, సాధనము, చావు |
| క్షణము | = | నిముషము, పండుగ, సంతోషము |
| భూతము | = | గడచిపోయినది, భస్మము, న్యాయము |
| కర్మ | = | పని, జన్మము, పుణ్యము |

## అభ్యాస ప్రశ్నలు

1. 'ముహూర్తము' దీనికి నానార్థం ఏమిటి ( 4 )
   1) అధికం 2) చెడ్డరోజులు
   3) స్వల్పకాలం 4) అల్పకాలం
2. 'జీవము' నకు నానార్థం ఏమిటి ( 2 )
   1) జంతువు 2) బ్రతుకు 3) ప్రాణం 4) పైవన్నీ
3. 'అంబకము' దీనికి నానార్థం ఏమిటి? ( 4 )
   1) విల్లు 2) ధనువు
   3) పరిణామం 4) బాణము
4. 'పద్మం' అనే వానికి నానార్థం ఏమిటి? ( 1 )
   1) తామర 2) పువ్వు 3) మల్లెతీగ 4) గులాబి
5. 'కవి' దీనికి నానార్థం ఏమిటి ? ( 4 )
   1) కిరణం 2) శివుడు
   3) మన్మథుడు 4) సూర్యుడు
6. 'పురము' దీనికి నానార్థం ఏమిటి? ( 2 )
   1) సంవత్సరం 2) ఇల్లు
   3) పల్లెటూరు 4) పట్నం
7. 'తామసి' దీనికి నానార్థం ఏమిటి? ( 4 )
   1) పగలు 2) మధ్యాహ్నం
   3) సగభాగం 4) చీకటి
8. 'హరి' దీనికి నానార్థం ఏది? ( 4 )
   1) విష్ణువు 2) గుర్రం 3) రోలు 4) పైవన్నీ
9. 'ఇతరులు' దీనికి నానార్థం ఏమిటి? ( 3 )
   1) ఉదయం 2) అస్తమయం
   3) అంధకారం 4) ప్రకాశం
10. 'కుల్యాయం' దీనికి నానార్థం ఏమిటి? ( 2 )
    1) ఉదయం 2) స్థానం
    3) అందమైనది 4) యజ్ఞము
11. 'వ్యవసాయం' దీనికి నానార్థం ఏమిటి? ( 4 )
    1) కూలి 2) బ్రతుకు 3) జీవనం 4) పరిశ్రమ
12. 'శ్రీ' అనే దానికి నానార్థం ఏమిటి? ( 2 )
    1) చేప 2) సాలెపురుగు
    3) దోమ 4) చీమ
13. 'శక్తి' దీనికి నానార్థం ఏమిటి? ( 3 )
    1) పరిశ్రమ 2) బ్రతుకు 3) సామర్థ్యం 4) కూలి
14. 'రథము' దీనికి నానార్థం ఏమిటి? ( 2 )
    1) చేయి 2) తేరు 3) కాలు 4) నాశిక
15. 'రాజు' దీనికి నానార్థం ఏమిటి? ( 4 )
    1) సూర్యుడు 2) పద్మము 3) వంశం 4) చంద్రుడు
16. 'వంశం' దీనికి నానార్థం ఏది? ( 3 )
    1) వ్యూహం 2) నక్షత్రం 3) కుంట 4) గోపురం
17. 'ధాత్రి' అనే పదానికి నానార్థం ఏమిటి? ( 4 )
    1) చెల్లి 2) అత్త 3) ఆకాశం 4) గ్రహణం
18. 'ధర' దీనికి నానార్థం ఏమిటి? ( 2 )
    1) ఆకాశం 2) మెదడు 3) గగనం 4) సగం
19. 'పర్వము' దీనికి నానార్థం ఏమిటి? ( 1 )
    1) భారత భాగము 2) ఇరకత భాగము
    3) రామాయణ భాగము 4) వేద భాగము
20. 'శక్తి' దీనికి నానార్థం ఏమిటి? ( 3 )
    1) కిరణం 2) శివుడు 3) సామర్థ్యం 4) సూర్యుడు
21. తీర్థము దీనికి నానార్థం ఏది ( 2 )
    1) పుణ్యము 2) యజ్ఞము 3) కార్యక్రమం 4) పుష్పం
22. 'కులిశం' దీనికి నానార్థం ఏది? ( 1 )
    1) బలం 2) పిడుగు
    3) వజ్రాయుధం 4) పైవన్నీ
23. 'అనలం' దీనికి నానార్థం ఏమిటి? ( 4 )
    1) బ్రహ్మ 2) వాయువు
    3) అహర్నిశం 4) అగ్ని
24. 'నెల' అనే పదానికి నానార్థం ఏది? ( 4 )
    1) ఆకాశం 2) భూమి 3) సూర్యుడు 4) చంద్రుడు
25. 'కుమారుడు' అనే పదానికి నానార్థం తెల్పండి ( 1 )
    1) యువరాజు 2) కొమరుడు
    3) తండ్రి 4) దేవుడు
26. 'పంక్తి' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 3 )
    1) తప్పు 2) క్రమం 3) వరుస 4) గీత



www.osmanian.com

27. 'సురభి' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 2 )
1) మల్లెతీగ 2) సంపెంగ చెట్టు
3) పుష్పం 4) ఆకాశం

28. "కులము" అనే పదానికి వ్యతిరేక పదం తెల్పండి? ( 4 )
1) గోత్రం 2) నక్షత్రం 3) తార 4) శరీరం

29. 'అక్షరం' అనే పదానికి నానార్థం తెల్పండి ( 2 )
1) అంకె 2) ఓంకారం
3) వస్త్రం 4) గగనము

30. కలకంఠము అనే పదానికి నానార్థం ఏది? ( 4 )
1) పావురం 2) గ్రద్ద 3) పక్షి 4) నెమలి

31. 'దినం' అనే పదానికి నానార్థ రూపం ఏది? ( 1 )
1) పగలు 2) రాత్రి
3) సంవత్సరం 4) నెలలు

32. 'వృత్తాంతం' అనే పదానికి నానార్థ రూపం తెల్పండి? ( 3 )
1) జీవితం 2) చరిత్ర 3) కథ 4) రూపం

33. 'దుఃఖం' అనే పదానికి నానార్థం తెల్పండి ( 4 )
1) సంతోషం 2) తెలుసుకోవడం
3) నవ్వులు 4) విచారం

34. 'చిత్రము' అనే పదానికి నానార్థ రూపం తెల్పండి? ( 4 )
1) మనోహరం 2) అధికారం
3) సినిమా 4) ఏదీకాదు

35. 'పత్రం' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 3 )
1) తామర 2) పుష్పం 3) ఆకు 4) చెట్టు

36. 'గురువు' అనే పదానికి నానార్థం ఏది? ( 2 )
1) దేవత 2) తండ్రి 3) తల్లి 4) ఏదీకాదు

37. 'పయోధరం' అనే పదానికి నానార్థం ఏది? ( 4 )
1) మేఘం 2) కొబ్బరికాయ
3) స్తనం 4) పైవన్నీ

38. 'పాలు' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 4 )
1) భాగం 2) వంతు 3) క్షీరం 4) పైవన్నీ

39. 'రక్తం' నానార్థం తెల్పండి? ( 1 )
1) కుంకుమ 2) తెల్పు
3) ఆకాశం 4) రంగు

40. 'కంటకం' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 3 )
1) రంగు 2) చెట్టు
3) ముల్లు 4) ఏదీకాదు

41. 'చుక్క' అనే పదానికి నానార్థం ఏది? ( 4 )
1) నక్షత్రం 2) నీటిబిందువు
3) శుక్రుడు 4) పైవన్నీ

42. 'పర్వం' దీనికి నానార్థం ఏమిటి? ( 2 )
1) అడిదము 2) మహాభారత భాగం
3) భాగవత భాగం 4) రామయణ భాగం

43. 'కన్యక' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 1 )
1) చెల్లెలు 2) భార్య
3) మనుమరాలు 4) అక్క

44. 'ప్రజ్ఞ' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 1 )
1) లేనివారు 2) దరిద్రులు
3) సంతానం 4) ఉన్నవాడు

45. 'ఛాయ' అనే పదానికి నానార్థ రూపం ఏది? ( 4 )
1) చప్పుడు 2) ధ్వని 3) భార్య 4) ఏమీకాదు

46. 'అక్షరం' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 1 )
1) పరబ్రహ్మం 2) అక్కరం
3) ఆకారం 4) గుర్తిం

47. 'బిలము' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 1 )
1) గుబ్బం 2) ఏనుగు 3) పులి 4) సింహం

48. 'లోకం' అనే పదానికి నానార్థ రూపం ఏది? ( 1 )
1) జగత్తు 2) గుంపు 3) చూపు 4) పైవన్నీ

49. 'జీవనము' అనే పదానికి నానార్థం ఏది? ( 1 )
1) గాలి 2) చెట్టు 3) ఆహారం 4) పైవన్నీ

50. 'అంబరం' అనే పదానికి నానార్థం తెల్పండి? ( 2 )
1) భూమి 2) సమూహం
3) శూన్యం 4) పయోధరం

## వ్యుత్పత్త్యర్థాలు

హుతభుక్కు = హుతము (హోమద్రవ్యము)ను భుజించువాడు (అగ్ని)
పుత్రుడు = పున్నామ నరకమునుండి రక్షించువాడు (కుమారుడు)
హవ్యవాహనుడు = హవ్యమును మోసికొని పోవువాడు (అగ్నిహోత్రుడు)
జ్వలనుడు = మండెడి స్వభావము కలవాడు (అగ్నిదేవుడు)
అనలుడు = లోకములకు జీవనాధారమైనవాడు (అగ్ని)
వాయుసారథి = వాయువునకు సారథియైనవాడు (అగ్ని)
పక్షి = పక్షములు కలది (పిట్ట)
మూషికము = అన్నాదులను దొంగిలించునది (ఎలుక)
జలధి = జలములు దీనిచే దరింపబడును (సముద్రం)
ధాత = సమస్తమును ధరించినవాడు (బ్రహ్మ)
జీమూతము = దీనియందు నీరు బంధింపబడును (మేఘం)
పయోధరములు = నీటిని ధరించునవి (మేఘాలు)
భూరుహము = భూమిమీద మొలచునది (చెట్టు)
అచలము = చలించనిది (పర్వతం)
శక్రుడు = దుష్టులను శిక్షించుట యందు శక్తికలవాడు (ఇంద్రుడు)


www.osmanian.com

పక్షి = పక్షములు కలది (పిట్ట)

కరి = కరము (తొండము) గలది (ఏనుగు)

కేసరి = జూలు కలది (సింహము)

గోత్రము = భూమిని రక్షించునది (పర్వతము)

ఆసారము = అంతటను పడునట్టిది (జడివాన)

ధ్వాంతము = దారికనిపించక ఇందు మొరపెట్టుదురు (చీకటి)

భానుడు = ప్రకాశించువాడు (సూర్యుడు)

భూమిసురుడు = భూమియందలి దేవత (బ్రాహ్మణుడు)

ధరణిసురుడు = ధరణి యందలి దేవత (బ్రాహ్మణుడు)

నలినీ బాంధవుడు = తామరతీగకు చుట్టము (సూర్యుడు)

బ్రహ్మ = ప్రజలను వర్ధిల్ల చేయువాడు (బ్రహ్మ)

నగము = గమనము లేనిది (కొండ)

తుహినాద్రి = మంచుకొండ (హిమాలయ పర్వతం)

కలాపి = కలాపము (పింఛము) కలది (నెమలి)

శీతశైలము = చల్లనైన పర్వతము (హిమవంతం)

ఛాత్రుడు = గురుని దోషములు కప్పిపుచ్చు శీలము గలవాడు (శిష్యుడు)

భానుడు = ప్రకాశించువాడు (సూర్యుడు)

అతిథి = తిథ్యాదుల కాలనియమం లేకుండా ఇంటికి భోజనమునకు వచ్చువాడు

శంభుడు = సుఖము ఈయన వలన కలుగును (శివుడు)

అంభోధి = ఉదకములు దీనియందు ధరింపబడును (సముద్రము)

పయోధి = ఉదకములు దీనియందు ధరింపబడును (సముద్రము)

పవనాంధసులు = వాయువే ఆహారముగా కలవి (పాములు)

కూలంకష = ఒడ్డును ఒరయునది (నది)

హుతాశనుడు = హుతము (హోమద్రవ్యం) భోజనముగా కలవాడు (అగ్ని)

హిమాద్రి = మంచు పర్వతం (హిమాలయం)

శీతాద్రి = చల్లని పర్వతం (హిమవతం)

భాస్కరుడు = కాంతిని కలుగజేయువాడు (సూర్యుడు)

గాలిమేపరి = గాలిని మేయునది (పాము)

గాలిమేపరిదొర = పాములకు రాజు (ఆదిశేషుడు)

ఉదకము = ద్రవమై యుండునది (జలము)

ద్రవ్యము = పొందదగినది (ధనము)

అస్త్రము = మంత్రముచే ప్రయోగింపబడునది (ఆయుధం)

సమరము = మరణముతో కూడినది (యుద్ధం)

సత్యము = సత్పురుషుల యందు పుట్టునది (నిజము)

అమరులు = మరణం లేనివారు (దేవతలు)

రుద్రాణి = రుద్రుని భార్య (పార్వతి)

పాద్యము = పాదములు కడుగుకొనుటకు ఉపయోగించే నీరు

శంభుడు = సుఖము ఈయన వలన కలుగును (శివుడు)

సోమశేఖరుడు = చంద్రుడు శిరోభూషణంగా కలవాడు (శివుడు)

అన్వయము = దీనిచే సంధింపబడును (వంశము)

విహాయసం = దీనిలో అన్నీ విశేషంగా సంచరిస్తాయి కాబట్టి విహాయసం. (ఆకాశం)

కేదారం = ఇక్కడ నీళ్ళు కట్టి దున్నుతారు కాబట్టి కేదారం. (పొలం)

ధరణి = విశ్వాన్ని ధరిస్తుంది కాబట్టి ధరణి. (భూమి)

తామసి = అధికమైన తమస్సు కలిగినది కాబట్టి తామసి. (కారుచీకట్లు కల్గినరాత్రి)

సౌధం = సుధ అంటే సున్నం. సున్నం కల్గింది కాబట్టి సౌధం. (భవనం)

ఇందీవరము = లక్ష్మిచే వరింపబడినది. (నల్లకలువ)

చంద్రుడు = సంతోషింపజేయువాడు. (చంద్రుడు)

విష్ణువు = అంతటా వ్యాపించియుండువాడు. (విష్ణుమూర్తి)

భూమిధరం = భూమిని ధరించునది. (పర్వతం)

అంధకారము = లోకులను అంధులనుగా చేయునది. (చీకటి)

మయూరము = పాములను హింసించునది. (నెమలి)

హరి = చీకటిని హరించువాడు. (సూర్యుడు, చంద్రుడు)

ధర = సమస్తమును ధరించునది. (భూమి)

ధ్వాంతము = మార్గం కానరాక ఇందు మొరపెడతారు. (చీకటి)

మనుజుడు = మనువు వలన పుట్టినవాడు (నరుడు)

మిత్రుడు = అన్ని ప్రాణులయందు స్నేహభావం కలవాడు (స్నేహితుడు)

వాగ్మి = చతురముగా మాట్లాడువాడు (బృహస్పతి)

మనుష్యుడు = మనువు కొడుకు

ఘనరసము = మేఘముల యొక్క రసము (నీరు)

భార్య = భరింపబడునది (పెండ్లాం)

చతుర్ముఖుడు = నాలుగు ముఖములు కలవాడు (బ్రహ్మ)

అంతరిక్షము = తనలో నక్షత్రాలు కలది (ఆకాశం)

పినాకపాణి = పినాకము పాణియందు కలవాడు (శివుడు)

కావ్యము = కవియొక్క కర్మము (గ్రంథము)

కవి = చాతుర్యము చేత వర్ణించువాడు (విద్వాంసుడు, శుక్రుడు)

అబ్ధి = జలములు దీనియందు ధరింపబడును (సముద్రం)

నృపాలుడు = నరులను పాలించువాడు (రాజు)

గురువు = అంధకారమనెడి అజ్ఞానాన్ని పోగొట్టేవాడు (ఉపాధ్యాయుడు)

ఛలోక్తి = ఒక ఉద్దేశ్యం మనస్సులో ఉంచుకొని చెప్పిన దానికి వేరొక అభిప్రాయాన్ని భావించుకొని సమాధానం చెప్పడం



www.osmanian.com

సాగరం = సగర కుమారులచే త్రవ్వబడినది (సముద్రం)
శివుడు = సాధుల హృదయమున శయనించి ఉండువాడు. (శంకరుడు)
ఉర్వి = విశాలమైనది (భూమి)
ఉర్వీశుడు = భూమికి అధిపతి (రాజు)
కౌశికుడు = కుశికుడను రాజుకు మనుమడు (విశ్వామిత్రుడు)
హరుడు = భక్తుల పీడను హరించువాడు (శివుడు)
కమఠము = జలమునందు వసించునది (తాబేలు)
కరి = కరము (తొండము) గలది (ఏనుగు)
రాఘవుడు = రఘువంశమున బుట్టినవాడు (శ్రీరాముడు)
ఖేచరులు = ఆకాశమున తిరుగువారు (దేవతలు)
భూసురులు = భూమి యందు దేవతలవంటివారు (బ్రాహ్మణులు)
సురలు = లెస్సగా ప్రకాశించువారు (దేవతలు)
సీత = నాగేటిచాలునందు పుట్టినది (జానకి)
కిన్నరులు = కొంచెము నరుని ఆకారము గలవారు (దేవతలు)
పృథివి = పృథు చక్రవర్తిచే లెస్సగా చేయబడినది (భూమి)
అర్కుడు = జనులందరిచేత అర్చింపబడువాడు (సూర్యుడు)
కంఠేకాలుడు = హాలాహలమును మ్రింగుటచే కంఠమున నలుపుగలవాడు (శివుడు)
విఘ్నేశ్వరుడు = విఘ్నములకు ప్రభువు (గణేశుడు)
భైరవుడు = భయంకరమైన రవము (ధ్వని) కలవాడు (శివుడు)
మిన్నేఱు = ఆకాశమునందలి నది (ఆకాశగంగ)
మందాకిని = మెల్లగా వంకరగా ప్రవహించునది (స్వర్గంగ)
తరుణేందు శేఖరుడు = చంద్రరేఖ శిరస్సుపై గలవాడు (శివుడు)
శంభుడు = సుఖమును కలిగించువాడు (శివుడు)
అగస్త్యుడు = వింధ్య పర్వతము నణచినవాడు (ఒక ఋషి)
జలజాకరము = పద్మములకు నిలయమైనది (సరస్సు)
రత్నాకరము = రత్నములకు నిలయమైనది (సముద్రము)
కాశ్యపుడు = కశ్యపబ్రహ్మ కుమారుడు (కణ్వమహర్షి)
కుజము = భూమియందు పుట్టినది (చెట్టు)
అయ్యనిమిషనది = దేవనది (గంగ)
మౌని = మౌనమును దాల్చువాడు (ఋషి)
శకుంతల = శకుంతలములచే (పక్షులచే) రక్షింపబడినది. (కణ్వుని పెంపుడు కూతురు)
హరి = భక్తుల హృదయాలను ఆకర్షించువాడు (విష్ణువు)
ఆరామము = ఇందు క్రీడింతురు (తోట)
నందనము = సంతోషపెట్టునది (ఇంద్రుని ఉద్యానవనము)
విహగము = ఆకాశమున పోవునది (పక్షి)
చక్రధరుడు = సుదర్శన చక్రమును ధరించినవాడు (విష్ణువు)
శౌరి = శూరుని మనుమడు (విష్ణువు)
ధరణి జాతము భూరుహము = భూమి నుండి పుట్టినది (చెట్టు)
కంసఘస్మరుడు = కంసుని చంపినవాడు (శ్రీకృష్ణుడు)
జలరుహము = నీటియందు పుట్టినది (పద్మము)
జలరుహనాభుడు = పద్మము నాభియందు కలవాడు (విష్ణువు)
వార్ధి = నీటిని ధరించునది (సముద్రము)
దివిజులు = స్వర్గమున పుట్టినవారు (దేవతలు)
బలభేది = బలుడను రాక్షసుని చంపినవాడు (ఇంద్రుడు)
ఇంద్రాణి = ఇంద్రుని భార్య (శచీదేవి)
కౌస్తుభము = సముద్రమున పుట్టినమణి
మఘవుడు = యజ్ఞములందు పూజింపబడువాడు (ఇంద్రుడు)
పులోమజ = పులోముడను ముని వలన పుట్టినది (శచీదేవి)
అనిమిషులు = రెప్పపాటులేనివారు (దేవతలు)
ధర = సమస్తమును ధరించునది (భూమి)
వైఖానసుడు = వానప్రస్థులలో ఒక తెగవాడు (విష్ణుదేవళములోని అర్చకుడు)
వైకుంఠుడు = వికుంఠ అను తల్లియందు పుట్టినవాడు (విష్ణువు)
మన్మథుడు = మనస్సును కలత పెట్టువాడు (రతీదేవి భర్త)
వనధి = నీటిని ధరించునది (సముద్రము)
పాండవులు = పాండురాజు పుత్రులు
కుచేలుడు = చినిగిన లేక మాసిన వస్త్రము కలవాడు (శ్రీకృష్ణుని మిత్రుడు)
ఇందిర = మిక్కిలి ఐశ్వర్యం కలది (లక్ష్మి)
కమలగర్భుడు = కమలము గర్భముగా గలవాడు (బ్రహ్మ)
తనూజుడు = తన శరీరము నుండి పుట్టినవాడు (కుమారుడు)
దామోదరుడు = తులసి దామము (దండ) ఉదరమున కలవాడు (విష్ణువు)
సుమనస్సులు = మంచి మనస్సు కలవారు (దేవతలు)
నిర్జరులు = అమృతము త్రాగుటచే ముసలితనం లేనివారు (దేవతలు)
నిర్జరారులు = దేవతలకు శత్రువులు (రాక్షసులు)
నీడజము = గూటియందు పుట్టినది (పక్షి)
దుకూలము = కట్టుకొనుటకు, పైన వేసుకొనుటకు యోగ్యమైనది (సన్నని పట్టుచీర)
అనంతుడు = అంతములేనివాడు (విష్ణువు)
మానవుడు = మనువువలన పుట్టినవాడు (నరుడు)
అంతిపురము = రాజస్త్రీలుండెడి లోపలి గృహము
మేధావి = ధారణాశక్తి గల సూక్ష్మబుద్ధి గలవాడు
సాహిత్యము = కావ్యనాటక అలంకారాదుల అర్థజ్ఞానము.


www.osmanian.com